విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, డిసెంబర్ 2023

ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో రూ.2.40 వేల కోట్లు విడుదల చేయాలి

- 30 ఏళ్లుగా జిల్లాలో కరువు విలయతాండవం .. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్

కరువు బృందం పంకజ్ యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో రూ.2.40 వేల కోట్లు విడుదల చేయాలని మంగళవారం కలెక్టరేట్లో కేంద్ర కరువు బృందం పంకజ్ యాదవ్‌కు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గత 30 సంవత్సరాలలో అతివృష్టితో 2 సంవత్సరాలు, మిగిలిన సంవత్సరాలలో అనావృష్టి కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయని ఆవేదన చెందారు. దీనివల్ల వేసిన అన్నిరకాల పంటలు పూర్తిగా నేలపాలవుతున్నాయని పేర్కొన్నారు. దీని ద్వారా లక్షలాది రూపాయలు పంట నష్టం జరగడంతో రైతులు ఆర్థికంగా చితికిపోయారని పేర్కొన్నారు. దీనివల్ల జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. దీని నుండి రైతాంగాన్ని కాపాడడానికి ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదన్నారు. రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించలేక పోతున్నాయి అని పేర్కొన్నారు. తక్షణమే నష్టపోయిన ప్రతి పంటకు ఎకరా లకు పంటల వారీగా నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంటకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లిం చాలి. వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల, ఉద్యాన పంట లకు లక్ష రూపాయలు నష్టపరిహం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకున్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలన్నారు. వలసలను నివారించడానికి వెంటనే ఉపాధిహామీ కూలీలకు జాబ్కార్డులోని ప్రతి కూలీకి 200 రోజులు పని గ్యారంటీ దినాలు కల్పించాలి. కనీస వేతనం రూ 600లుగా నిర్ణయించాలన్నారు. వెంటనే పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు. కరువు నివారణ చర్యలు భాగంగా బిపిఎల్ కార్డు వున్న వారికి ఉచితంగా నిత్యావసర సరుకులు అందించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో సమావేశం నిర్వహించి ఒక ప్రణాళికగా కరువు సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతుల వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించరాదని, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిపెట్టాలని అన్నారు. 100 శాతం సబ్సిడీతో ప్రతి రైతుకు డ్రిప్ స్పింక్లర్లు అందించాలని కోరారు దీనిపైన వున్న జి.ఎస్.టి. రద్దు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, రాము, మధు యాదవ్, చిన్నప్ప యాదవ్ పాల్గొన్నారు.

జనవరి 6న జేఎన్‌టీయూ కాన్విగేషన్

విశాలాంధ్ర-జెఎన్‌టియూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం) 13వ కాన్విగేషన్ జనవరి 6న ఉదయం 11.00 గంటలకు నిర్వహించేం దుకు ఏపీ గవర్నర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయని ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధన తెలిపారు. ఉపకులపతి మాట్లాడుతూ.. స్నాతకోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లును చేస్తున్నామని, వివిధ కమిటీలను ఏర్పాట్లు చేశామని, స్నాతకోత్సవం యూనివర్సిటీకి ఒక పండుగ లాంటిదని తెలిపారు. స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టాలు, గోల్డ్ మెడల్స్‌ను అందజేస్తున్నామని, విద్యా ర్థులు ఉదయం 9.30 గంటలలోపు జనవరి 6న ఆడిటోరియంకు చేరుకోవాలన్నారు.

రైతుల పక్షాన పోరాటాలు..

విశాలాంధ్ర-రాప్తాడు: రైతుల పక్షాన పోరాటాలు చేయడంలో సీపీఐ ఏపీ రైతు సంఘం అవిరళ కృషి చేస్తోందని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు బి. గోవిందు, ప్రధాన కార్యదర్శి, డి.చిన్నప్ప యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. రాప్తాడులో మంగళవారం రైతు సంఘం నియోజకవర్గ కార్యవర్గ సమావేశాన్ని వెంకటనారాయణ అధ్యక్షత నిర్వహించారు. నిత్యం రైతు సమస్యలపై ఏపీ రైతుసంఘం పోరాటాలలో ముందుందన్నారు. అనంతపురం జిల్లా రైతాంగం నిత్యం కరువు కాటకాలతో, ప్రకృతి విపత్తులతో కొట్టుమిట్టాడుతోందన్నారు. జిల్లాలో అతి తక్కువ వర్షపాతం నమోదు అవుతుండడంతో పంటలు సాగు చేసిన రైతులకు పెట్టుబడులు కూడా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ, దేశంలో బీజేపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిత్యం రైతులతో మమేకమై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరు బాటలో ముందు వరుసలో ఉందన్నారు. అనంతపురం వచ్చిన కేంద్ర కరువు బృందానికి రైతు సంఘం తరపున జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు సమస్యల పైన వినతిపత్రం అందజేశామన్నారు. మహాసభలలో రైతాంగ తీర్మానాలు ఆమోదించుకొని రైతు సంఘం మహాసభలలో ఉద్యమ కార్యచరణ ప్రకటించబోతున్నామన్నారు. ఈనెల 29న జిల్లా మహా సభలు నిర్వహిస్తున్నామని, అందుకోసం మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నారెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు నీళ్ల పాల రామకృష్ణ, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రైతు సంఘం నియో జక వర్గ అధ్యక్షులు చలపతి, నరేష్ నారాయణస్వామి, రామాంజనేయులు, పెద్దన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని కోన ఉప్పలపాడు, ఓబులాపురం గ్రామాలలో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విస్తృతంగా పర్యటించారు, ముందుగా గ్రామ సచివాలయంను తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించి రికార్డులను సచివాలయ పరిధిలోని ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల అందించాలన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం పాలనలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించి, ప్రభుత్వం పంపిన బ్రోచేర్లను ప్రజలకు అందజేయాలని సూచించారు. అనంతరం కోన ఉప్పలపాడు, ఓబుళాపురం గ్రామాల్లో పర్యటించి, నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఉప్పలపాడు గ్రామంలో 10 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి వైయస్సార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి వెన్నపూస వెంకట రామిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, తలారి నగేష్ ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ పాల్గొన్నారు.

విగ్రహాలకు రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని కందేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి, సమేత వెంకటేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి విగ్రహాలకు సోమవారం దర్గా హొన్నూర్ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ నాగరత్నమ్మ కుమారుడు మనోహర్ 50 వేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కందేపల్లి ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ గ్రామ ప్రజలు త రపున వారి కుటుంబానికి ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

అథ్లెటిక్ స్పోర్ట్స్‌లో పివికె కెపీజీ విద్యార్థి విజయకేతనం

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అథ్లెటిక్ స్పోర్ట్స్ లో పివికె కె పీజీ ఎం కం రెండవ సంవత్సరం చదువుతున్న బాలసాయి 800 మీటర్స్ పరుగులు కాంస్య, 1500 మీటర్స్‌లో రజితం పతకం సాధించి విజయకేతనం ఎరివేసి నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.మునికృష్ణారెడ్డి తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యతో పాటు సమానంగా క్రీడల్లోనూ పాల్గొని తమదైన ప్రతిభను చాటాలన్నారు. గెలుపొందిన విద్యార్థి బాలసాయిని బాలాజీ కళాశాల వ్యవస్థాపకుడు పల్లె రఘునాథ్‌రెడ్డి, కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ వై.మునికృష్ణా రెడ్డి, కామర్స్ విభాగాధిపతి జి.శ్రీని వాసులు, కంప్యూటర్స్ విభాగాధిపతి జూటూరు మహేష్ బాబు, టి.హరీష్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

ఘనంగా భారతీయ భాషా ఉత్సవం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: దీన్ దయాళ్ ఉపాధ్యాయ సభామందిరంలో భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి డీన్, ఆచార్య. జి.రామ్‌రెడ్డి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ఆచార్య రాజేంద్ర ప్రసాద్, ఐటిశాఖ అధ్యాపకులు డాక్టర్ పి.సుమలత అతిథులుగా హాజరయ్యారు. కవి సుబ్రహ్మణ్య భారతి పేరులోని భారతి అనే ప్రత్యయం భారతీయత పాన్-ఇండియన్ ముద్రను సూచిస్తుందని ఇన్‌చార్జి డీన్ ప్రొఫెసర్ జి.రాంరెడ్డి అన్నారు. కవి సుబ్రహ్మణ్య భారతి తన మాతృ భాషలో రాణించడమే కాకుండా అనేక భాషలను నేర్చుకుని వ్యాప్తి చేసిన బహుభాషావేత్త అని కొనియాడారు. ఆచార్య వి.వి.రాజేంద్ర ప్రసాద్ వివిధ భారతీయ భాషల్లోని పదాల మధ్య ఉన్న అద్భుతమైన పరస్పర సంబంధాన్ని తెలియజేశారు. డాక్టర్ సుమలత వివిధ భాషలను మరింత సులభంగా సమర్థవంతంగా నేర్చుకోవడంలో సాంకేతికత, ఆవిష్కరణల పాత్రను సమగ్రంగా ఆవిష్కరించారు. ఆధునిక సాఫ్ట్‌వేర్, భాషాభ్యాస ప్రక్రియను మరింత శక్తివంతంగా, శాస్త్రీయంగా తయారు చేసిందని పేర్కొన్నారు.

అంగన్వాడీల సమ్మెబాట..సెంటర్లు మూత..

బొమ్మనహాల్‌లో..

డి.హీరేహాళ్‌లో..

ఉరవకొండలో..

విశాలాంధ్ర-నెట్‌వర్క్: అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా కదం తొక్కారు. మాతా శిశు సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు, సహాయకుల పాత్ర కీలకం. వీరు అతి తక్కువ గౌరవ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. లబ్ధిదారులకు పోషకాహార పంపిణీలో భాగంగా తెరపైకి తెచ్చిన యాప్‌లతో సాంకేతిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసరాలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని, అందుకు తగ్గట్లు వేతనాలు మాత్రం పెరగడం లేదని వాపోతున్నారు. తెలంగాణ కంటే రూ. వెయ్యి ఎక్కువ వేతనం ఇస్తామన్న జగన్మోహన్‌రెడ్డి హామీ నెరవేర్చలేదన్నారు.. కేంద్రాల నిర్వహణకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించక అవస్థలు ఎదుర్కొంటున్నారు. అంగన్వాడి కార్యకర్తలు పలుమార్లు ఆందోళనలు చేసిన ప్రభుత్వం దిగి రాలేదు దీంతో సమ్మె బాట పట్టారు. సెంటర్లు మూతపడ్డాయి.

అంగన్వాడీ వర్కర్ల పట్ల సవతితల్లి ప్రేమ తగదు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్, మండల నాయకుడు ఎం.మల్లికార్జున ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు నీలకంటేశ్వర టెంపుల్ నుంచి ప్రధాన రహదారి బస్టాండ్ వరకు ర్యాలీగా బయలు దేరి దీక్ష శిబిరానికి చేరుకున్నారు. అనంతరం ఎన్ లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సమస్యల పట్ల సవతి తల్లి ప్రేమ చూపడం బాధాకరం అన్నారు. అంగన్వాడి వర్కర్లు రోడ్లు ఎక్కే పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని మండిపడ్డారు. అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మె కాలంలో లబ్ధిదారులు సమస్యలను ఎదుర్కొంటే ఆ సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎం.మల్లికార్జున, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ మరియు సెక్టర్ లీడర్లు అనురాధ, రూప, బసమ్మ, రూపమ్మ, రజిని, లలిత, హరీఫా బేగం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి ..

విశాలాంధ్ర-ఉరవకొండ: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఐ పార్టీ నాయకులు చిన్న రాయుడు అన్నారు. విడపనకల్లు మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26,వేలు తగ్గకుండా ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటోని అమలు చేయాలి మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలిని మినీ వర్కర్లకు ప్రమోషన్ల ఇవ్వాలిని ఐసిడిఎస్‌కు బడ్జెట్ ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడంతోపాటు గ్యాస్ను ప్రభుత్వమే సరఫరా చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేసి 2017 టీఏ బిల్లులు ఇతర బకాయిలు బిల్లుల వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె

కళ్యాణదుర్గంలో..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: అంగన్వాడీల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని సిఐటీయూ అంగన్వాడి వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సమ్మె నిర్వహించి అచ్యుత్, ప్రసాద్ ,పాతక్క వస్నూరమ్మలు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా మా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని గతంలో తెలంగాణ కంటే అదనంగా ఇస్తామన్న మాట ఎక్కడికి పోయిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, మినీ సెంటర్స్ ను మెయిన్ సెంటర్స్ గా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలకు ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆఖరి వేతనంలో 50% పింఛన్ పద్ధతి అమలు చేయాలని , ఆర్.పి.ఎస్ రద్దు చేయాలని కోరారు.

మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలి

....సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున

విశాలాంధ్ర- రాయదుర్గం అర్బన్: విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిపిఐ నాయకులతో కలిసి స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్‌శాఖ డిఈకి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు రద్దు చేయాలని, అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో రైతన్నలపై పెను భారం వేస్తూ ఉందన్నారు. అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తూ ఉందని, మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అధికార బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగసంస్కరణలతో అత్యంత వేగంగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. 2021 కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వినాశకర రైతు నల్ల చట్టాలను వెనక్కు తీసుకుందని, అదేవిధంగా విద్యుత్ విషయంలో తిరగబడతారని తెలిసి విద్యుత్ సవరణ బిల్లును అమలు చేయనని హామీ ఇచ్చారన్నారు. దొడ్డిగారిన ఆ విధానాలను అమల్లోకి తెచ్చారని, దీనివల్ల రైతులకు ఏ మాత్రం మంచి జరగదన్నారు. అసలు ఒరిగేది ఏమిటి? అన్ని గొట్టపు బావులు నీటిపారుదల మోటర్లు స్మార్ట్ మీట్లతో అనుసంధానిస్తారన్నారు. మీటరును ప్రతి ఐదు ఆరు సంవత్సరాలకు ఒకసారి మారిస్తే దాదాపుగా 15వేల రూపాయలు, వినియోగదారులపై పడుతుందని, ఇది రైతులకు పేదలకు ఇచ్చే ఉచిత విద్యుత్ కాదు కదా అన్నారు. శాశ్విత రద్దుకు దారితీస్తుందని, ఏపీ ప్రభుత్వం చేస్తున్న విధంగా ప్రత్యక్ష నగదు బదిలీ వంటివి తాత్కాలిక పరలోభాలుగానే మారుతాయన్నారు. ఉత్తరాంధ్రలో రైతులు 3 హెచ్‌పి పంపునకు నెలకు 7,500 రూపాయలు వస్తాయని చెబుతున్నారన్నారు. అయితే అధికార ప్రభుత్వం మాత్రం ఖాతాలకు నేరుగా జామా అవుతుందని చెబుతున్నారన్నారు. విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి వి.గురుస్వామి, ఏపి రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పే స్వామి, నరసింహులు, రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న, రామాంజి పాల్గొన్నారు.

సీఎం జగన్ తీరుతో పంచాయతీలు నిర్వీర్యం

విశాలాంధ్ర-రాప్తాడు: సీఎం జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేశారని పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షులు వేలూరు రంగయ్య, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేగల కృపమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో ప్రభుత్వంలో దగాపడ్డ పంచాయితీల పేరుతో రాప్తాడు టీడీపీ కార్యాలయంలో మంగళవారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలకు రావలసిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు 8,660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించడం అనైతికమన్నారు. వైసీపీ నిర్వాకం వలన ఇప్పటి వరకు సుమారు 20మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా రన్నారు. లేఖలను సర్పంచులు, మాజీ సర్పంచులకు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇస్మాయిల్ , రాప్తాడు నియోజకవర్గం సర్పంచుల సంఘం కన్వీనర్ మిడతల శీనయ్య, టీడీపీ కన్వీనర్లు, పంపు కొండప్ప, జింకా సూర్యనారాయణ, బోయ శ్రీనివాసులు, యాతం పోతలయ్య, మాజీ జడ్పీటీసీలు వేణుగోపాల్, కుళ్లాయప్ప, మాజీ ఎంపిపిలు కుంటిమద్ది రంగయ్య, అంకె అమరేంద్ర, మాధవి జరయ్యారు.

బేడ, బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలి

-కేంద్ర న్యాయశాఖ మంత్రిని కోరిన నేతలు

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలోని బేడ, బుడగ జంగాలను ఎస్సీల్లోకి చేర్చాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి ఏ. నారాయణస్వామిని బుడగ జంగాల నేతలు, వైస్సార్సీపీ నాయకులు కోరారు. ఉరవకొండ ఇంచార్జ్ విశ్వేశ్వరరెడ్డి సూచనల మేరకు, ఎంపీ తలారి రంగయ్య సహకారంతో మంగళవారం ఢిల్లీలో మంత్రి నివాసంలో బుడగ జంగాల నేత ఎలమర్తి మధు, బీసీ విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు వీరన్న తదితరులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నాలుగు లక్షల మంది బేడ, బుడగ జంగాలు ఉన్నారని... సంచార జీవనం గుడుపుతున్న వీరందరినీ పక్క రాష్ట్రాల్లో ఎస్సీలుగా పరిగణిస్తున్నారని, ఏపీలో మాత్రం బిసిలుగా కొనసాగుతున్నారని చెప్పారు. రాజ్యాంగంలోనూ వారిని ఎస్సీలుగానే పొందుపరిచారన్నారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సిలుగా చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి కూడా పంపించిందన్నారు. వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి

రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంత జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మంగళవారం కలెక్టరేట్లో కేంద్ర కరువు బృందం అధికారి పంకజ్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కరువు బృందాలు కూడా కరువులు వచ్చినప్పుడు జిల్లాలో పర్యటిస్తున్నారు అని పేర్కొన్నారు. నష్టాలను తెలుసుకొంటున్నారు, పంటలను పరిశీలన చేస్తున్నారు. దీనిపైన కేంద్ర కరువు బృందాల వారు సీరియర్సగా పరిగణించి జిల్లాను కరువు నుండి విముక్తి కల్గించేందుకు శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టడానికి చర్యలు తీసుకొని జిల్లా రైతాంగాన్ని కాపాడాలని వ్యవసాయం లాభసాటిగా తీర్చిదిద్దాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని, జిల్లాను కాపాడాలన్నారు. తక్షణమే నష్టపోయిన ప్రతి పంటకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని, వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేలు, ఉద్యాన పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వలసలను నివారించడానికి వెంటనే ఉపాధిహామీ కూలీలకు జాబ్కార్డులోని ప్రతి కూలీకి 200 రోజులు పని గ్యారంటీ దినాలు కల్పించి కనీస వేతనం రూ 600 చెల్లించాలని కోరారు. వెంటనే పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు. కరువు నివారణ చర్యల్లో భాగంగా బిపిఎల్ కార్డు వున్న వారికి ఉచితంగా నిత్యావసర సరుకులు అందించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో సమావేశం నిర్వహించి ఒక ప్రణాళికగా కరువు సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతుల వ్యవసాయ పంపుసెట్లు మీటర్లు బిగించరాదన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిపెట్టాలని, 100 శాతం సబ్సిడీతో ప్రతి రైతుకు డ్రిప్ స్పింక్లర్లు అందించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.గోవిందు, డి.చిన్నప్ప యాదవ్, టి. నారాయణస్వామి,మధు యాదవ్, రాము పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగసన పోటీలలోని విజేతలు వీరే..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్స్ ఉమ్మడి అనంతపురం జిల్లాల నుండి గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో జరిగిన నాలుగో రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు ఈ నెల 9,10, 11వ తేదీలో జరిగినవి. ఈ పోటీలలో రాష్టం నలుమూలల నుండి సుమారు 350 మంది అన్ని కేటగిరి ల లోయోగా విద్యార్థులు పాల్గొన్నారు. మాస్టర్ కేటగిరీ లో ట్రెడిషనల్ యోగా లో జి.ప్రభావతి తృతీయ స్థానంలో గెలుపొందారు. సబ్ జూనియర్స్ విభాగము లో ఈ. కీర్తినందన. ట్రెడిషనల్ సోలో లో తృతీయ స్థానంలో గెలుపొందారు. వీరు ఇద్దరు జలంధర్ లో జరిగే యోగా పోటీల లో పాల్గొనే అవకాశం ఉంది. ఈ కార్యమానికి యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్స్ నుండి ఎం .రాజశేఖర్ రెడ్డి, ఎన్.దివాకర్, సెక్రెటరీ సుబ్బారాయుడు సుమారు 40 మంది ఈ రెండు జిల్లాలో నెగ్గిన పోటీదారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో ఒక జడ్జిగా క్రిష్ణ వేణి పాల్గొన్నారు.

సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీలు..

కదిరిలో..

గుడిబండలో..

శెట్టూరులో..

శింగనమలలో.. నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

న్యాయపరమైన హక్కుల కోసం పోరాడుతాం : జిల్లా అధ్యక్షురాలు శకుంతల

విశాలాంధ్ర- నెట్‌వర్క్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు పోరుబాట బట్టారు. తహసీల్దారు శెట్టూరు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో జిల్లా అధ్యక్షురాలు శకుంతల మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారం అంగనవాడీలకు గ్రాట్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని, మినీ సెంటర్లన్నీ తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చి, మినీ వర్కర్లకి ప్రమోషన్లు ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలనవి, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం ఆపాలని, వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణమెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టి.ఏ బిల్లులు,ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వా లని, ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అపర్ణ, వన్నూరక్క, గంగాభవాని, భీమక్క, విశాలాక్షి, నాగలక్ష్మి హెల్పర్స్ టీచర్స్, మెయిన్ టీచర్స్,

14న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేద్దాం..

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్..

విశాలాంధ్ర-కదిరి: డిసెంబర్ 14న పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్య దర్శి ఎం.వేమయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కరువు నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ ధర్నా చేపట్టామన్నారు. కరువు నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రం తక్షణం రూ.వెయ్యి కోట్లు, పూర్తి సాయంగా రూ.పది వేల కోట్లు ప్రకటించాలన్నారు. నష్టపోయిన పంటలను గుర్తించి అక్రమాలు జరగకుండా ఎన్యూమరేషన్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధితో పాటు రైతు సంఘాల బాధ్యులను ఎమ్యారేషన్ కమిటీ లో స్థానం కల్పించాలన్నారు. రాష్ట్రంలో తక్కువ వర్ష పాతం నమోదైన 470 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.40 వేలు, వాణిజ్య పంటలకు రూ.75 వేలు, ఉద్యాన పంటలకు రూ.లక్ష నష్ట పరిహారం నిర్ణంచాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతుల అన్నిరకాల రుణాలను మాఫీ చేస్తూ రెండవ పంట వేసుకునేందుకు అవసరమైన రుణాలు, విత్తనాలు ఉచితంగా అందించాలన్నారు. 2012లో భూపేంద్ర హుడా కమిటీ సిఫారసుల ప్రకారం ప్రస్తుతం పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు నష్టపరిహారం నిర్ణయించాలన్నారు. నీటి కాలువలకు మరమ్మతులు చేపట్టాలని, తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని మిర్చి పంటను నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా వాస్తవ సాగుదారులైన రైతు, కౌలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఏపీ డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాన్ని హోంశాఖ నుండి రెవిన్యూ శాఖకు అప్పగించాలని కోరారు.

ఓటు హక్కును కల్పించడంలో అందరికీ న్యాయం చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలో అర్హత గల వారందరికీ ఓటు హక్కు కల్పిస్తామని ఆర్డీవో రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సిపిఐ, వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి, సిపిఎం నాయకులతో ఎన్నికల ప్రక్రి యపై సమావేశాన్ని నిర్వహిం చారు. ఫారం-6,7,8లపై పారదర్శకత ఉం డేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులు కోరారు. ఆర్డీఓ మాట్లా డుతూ ఫిర్యాదులపై విచారణ పూర్తిచేసి తగిన చర్యలు తీసుకున్నా మని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల ద్వారా ఆన్లైన్ ద్వారా ఫారం-6కు 6 వేల దరఖాస్తులు, ఫారం-7 కు 8వేలు, ఫారం-8కు 5 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటిపై 70 శాతం పూర్తయిందని చెప్పారు. 9వ తేదీ వరకు క్లెయిమ్స్ స్వీకరణ పూర్తయిందని, జనవరి 5వ తేదీన ఎన్నికల జాబితా ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఉప తహసీల్దార్ అంపయ్యా, నాయకులు పాల్గొన్నారు.

నిషా గార్మెంట్స్‌లో వేధింపులు ఆపాలి

-వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరించాలి...

- గార్మెంట్స్ ఆవరణలో మహిళల భారీ ధర్నా

-బయటకు వెళ్లకుండా గేట్లకు తాళాలు వేసిన గార్మెంట్స్ అధికారులు

విశాలాంధ్ర-గోరంట్ల: గార్మెంట్స్ అధికారులు సిబ్బంది తమ పట్ల వేధింపుల గురి చేస్తున్నారని, వేధింపులు ఆపాలని, చాలీచాలని వేతనాలతో తమను వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆగ్రహించిన మహిళా కార్మికులు పెద్దఎత్తున బైఠా యించి ఆందోళన కార్యక్రమానికి దిగారు, గోరంట్ల మండలంలోని గుంతపల్లి వద్ద గల టెక్సపోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ ,నిషా డిజైన్స్ గార్మెంట్స్ లో దాదాపు 1200 మందికి పైగా మహిళలు పనిచేస్తున్నారు, తమకు వేతనాలు తక్కువగా ఇస్తూ కావలసిన వారికి పెంచుతూ వివక్ష చూపుతున్నారని ఆగ్రహించిన మహిళలు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిం చారు, అయితే మహిళలను బయటకు వెళ్ళనివ్వకుండా గేట్లకు తాళాలు వేయడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది, మహిళల బంధువులు, భర్తలు అక్కడ చేరుకొని గేట్లను తొలగించే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని శాంతింప జేశారు, అయితే కొన్ని నెలలుగా తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమకు సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా గార్మెంట్స్ లో పనిచేస్తున్న సమయంలో పీసుల వారీగా డబ్బులు చెల్లించాల్సి ఉన్న అధికంగా పీసులు వేస్తూ తమకు వెట్టిచాకిరి చేయిస్తూ మరో రెండు గంటలు ఎక్కువగా పని చేయిస్తున్నారని మండిపడ్డారు, అలాగే తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, బస్సులలో తమకు ఇళ్లకు వెళ్లేందుకు ఏర్పాటు చేసి మా వద్ద ట్రావెలింగ్ చార్జీలు కూడా వసూలు చేస్తున్నారని చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలు పూట గడవక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశు, మహేష్,శంకర,రామకృష్ణ చేరుకొని గేట్లు తీయకపోవడంతో గేట్లు ఎక్కి లోపలికి ప్రవేశించి మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు, అదేవిధంగా గార్మెంట్ ఎదుట మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకులు బయట నుంచి ధర్నా నిర్వహించారు, ఎస్సైలు లక్ష్మీనారా యణ, బాబు ఒకటి చేరుకొని హెచ్ఆర్ విజయ్ తో చర్చించారు, యాజమాన్యం వచ్చి తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు తాము వెళ్లేది లేదని మండుటలోనే మధ్యాహ్నం వరకు అలాగే కూర్చున్నారు, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ దినేష్ గౌడ్ అక్కడ చేరుకొని సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

అయ్యప్ప మాలదారులకు ముస్లిం యువకుడు అన్నదానం

విశాలాంధ్ర, గోరంట్ల : అన్నం పరబ్రహ్మ స్వరూపం... దానాలన్నింటిలోకి అన్నదానం మిన్న అని చెప్తారు. ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా... ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కాని అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని భావించిన ఓ ముస్లిం యువకుడు అయ్యప్ప మాలదారులకు అన్నదానం ఏర్పాటుచేసి మతాల కతీతంగా ఆదర్శంగా నిలిచాడు. గోరంట్లకు చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు మహబూబ్ ఖాన్ కుమారుడు ప్రజా సేవకుడు ఉమర్‌ఖాన్ అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించి మత సామరస్యాన్ని చాటాడు. పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరం వద్ద గల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బీకే.పార్థసారథి హాజరయ్యారు. అయ్యప్పస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు తారనాథ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సన్మానం చేశారు.అన్న ప్రసాదాలను వారే వండి అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. వారు కూడా అక్కడే భిక్ష చేశారు. ఉమర్‌ఖాన్‌కు అయ్యప్ప మాలదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బోర్వెల్ అశ్వర్ధరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, పార్లమెంట్ మైనార్టీ సహాయ కార్యదర్శి అజ్మతుల్లా, మైనార్టీ నాయకులు అమా నుల్లా, రఫీక్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాసులు, రజక సంఘం డైరెక్టర్ రామ చంద్ర, టిడిపి నాయకులు జయరామ్, మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు, నరేం ద్ర రాయల్, శ్రీనివాసులు,చెన్నారెడ్డి, సంతోష్ పాల్గొన్నారు

ప్రమాద బాధితునికి తారక్ సంస్థ చేయూత ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రాంనగర్లో చింత రమణ దాస్ కుమారుడు ధర్మతేజ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగిలి తీవ్ర గాయాల పాలై ప్రస్తుతం బెంగళూరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా తండ్రి సోమవారం సోషల్ మీడియాలో తన బాధను వెలిబుచ్చుకుంటూ, కుమారుడు బతకాలి అంటే దాదాపు రూ.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సోషల్ మీడియా ద్వారా పలువురు దాతలు, శ్రేయోభిలాషులు, పట్టణ స్నేహితులు వారికి తోచిన సహాయాన్ని ఫోన్పే ద్వారా అందజేశారు. సోషల్ మీడియా ద్వారా తారక్ చేయుత ట్రస్ట్ అధ్యక్షుడు రామాంజనేయులు తెలుసుకొని తన వంతుగా ట్రస్ట్ తరఫున రూ.50 వేలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితులు, దాతలు, ట్రస్టు సభ్యుల ద్వారా విరాళాన్ని బాధిత కుటుం బానికి అందజేయడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, మానవతా విలువలు పెరిగేలా ప్రతిఒక్కరూ సహకారాలను అందించినప్పుడే, ధర్మతేజ ప్రాణం నిలబడుతుందన్నారు. అనంతరం చింత రమణదాస్ కుటుంబం తారక్ చేయూత ట్రస్ట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తారక్ చేయుట ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్పీ ఆకస్మిక తనిఖీ..

విశాలాంధ్ర-రొద్దం: ఎస్పీ మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ మండల శాంతిభద్రతలు తదితర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో పోలీసు ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామాల్లో గస్తీలు కూడా ఏర్పాటు చేస్తామని తెలుపుతూ స్టేషన్లో వార్షిక కేసులు పరిష్కారాలు పెండింగ్ తదితర కేసులపై వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి హుస్సేన్ పీరా, సిఐరాజా రమేష్, ఎస్సై వలిభాష, హెడ్ కానిస్టేబుల్స్ మారుతి, కాంతప్ప పోలీసులు పాల్గొన్నారు.

బాలికల భద్రత సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-అగళి : బాలికల భద్రత సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ప్రధానంగా బాల్యవివాహలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ, డెప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు సూచిం చారు. మండలంలోని మధూడి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. తొలుత చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు) అనే విషయా లను క్షుణ్ణంగా వివరించారు. అమ్మాయిలు చదువుపై దృష్టిపెట్టి బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావా లన్నారు. నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. చిన్న వయసులో బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగా తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు.

వినూత్న రీతిలో అవుట్‌సోర్సింగ్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-ధర్మవరం: జగనన్న అవుట్‌సోర్సింగ్ కార్మికులకిచ్చిన వాగ్దానం అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో మున్సిపల్ కార్మికుల ధర్నాలు, వంటావార్పు కార్యక్రమాలు వినూత్నంగా తమ నిరసనను తెలియజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, సీనియర్ నాయకులు ఎస్కెచ్ భాష, వెంకటస్వామి, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణాలు నగరాలు పరిశుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న దళిత, గిరిజన , బలహీనవర్గాలకు చెందిన మున్సిపల్ పారిశు ద్ధ్య , ఇంజనీరింగ్ కార్మికులకు జగనన్న.. పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ చేస్తామన్న వాగ్దానాలను గత నాలుగేళ్లుగా తుంగలో తొక్కడం మల్ల నేడు వారి జీవన పరిస్థితి అగమ్య గోచరమైందన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరారు. ముందుగా మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్దనుండి కళా జ్యోతి సర్కిల్ కాలేజీ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల సుందరీకరణ, అమృత పట్టణాలు, స్వచ్ఛ భారత్ వంటి ఆకర్షణీయమైన పేర్లుపెట్టి కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నాయన్నారు. 2022 జూలైలో జరిగిన సమ్మె సందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు, అమలు చేస్తామన్న వాగ్దానం నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు,

అరాచకానికి ముగింపు పలుకుదాం

- పరిటాల శ్రీరాం

విశాలాంధ్ర-బత్తలపల్లి: ధర్మవరం నియోజకవర్గంలో గతంలో పేదలకు పంచిన భూములపై వైకాపా గద్దలు కన్నేశాయని టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. బత్తలపల్లిలోని మారుతినగర్ పరిసర ప్రాంతాల్లో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పథకాల గురించి వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కలిగే లబ్ధి గురించి తెలియజేశారు. స్థానికులు శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. రోడ్లు సరిగా లేవని.. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీరు రోడ్డు పైకి వస్తోందన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు పడుతున్న కష్టాలు పరిష్కరిం చాల్సిన నేతలు.. భూములు కాజేయడంపై దృష్టిపెట్టారన్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమం అంటూ ప్రతిరోజు తిరిగే ఎమ్మెల్యేకు ఇలాంటి సమస్యలు కనిపించడం లేదా అని నిలదీశారు. మరోవైపు బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో వైసీపీ నాయకులు ఏకంగా 411ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని శ్రీరామ్ ఆరోపించారు. గతంలో ఇక్కడ పేదలకు ఇచ్చిన భూమిని వారు సాగులో లేరన్న సాకు చూపి అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారన్నారు. కానీ వాటిని మళ్లీ వైసీపీ నాయకులకు కట్టబెట్టేందుకు ఒక ప్లాన్ ప్రకారం కథ నడిపారన్నారు. దీనిని కలెక్టర్ గుర్తించి.. తహసీల్దార్‌కు నోటీసులు ఇస్తే ఈ విషయం బయటకు రాలేదన్నారు. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చాక విచారణ చేయించి తిరిగి స్వాధీనం చేసుకుంటుందన్నది మర్చిపోవద్దని హెచ్చరించారు. రైతులకు, పేదలకు అన్యాయం చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసరావు, తాళ్లూరి సతీష్, జొన్నగడ్డల రంగ నాయుడు, పాల్గొన్నారు.

మీరిచ్చిన హామీలనే అంగన్వాడీలు అడుగుతున్నారు

విశాలాంధ్ర-బత్తలపల్లి: అంగన్వాడీలు జగన్ ఇచ్చిన హామీలనే అడుగుతు న్నారని.. వాటిని నాలుగున్నరేళ్లుగా ఎందుకు పరిష్కరించలేదని ధర్మవరం నియో జకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. బత్తలపల్లిలో అంగన్వాడీలు చేస్తున్న నిరసనకు మద్దతు పలికారు. కనీసం భవనాల అద్దెలు, టీఏ బిల్లులు కూడా చెల్లించడం లేదని.. అలాగే గ్రాట్యుటీ వంటి సమస్యలు ఉన్నాయన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామంటూ ప్రగల్భాలు పలికి వారు ఆందోళనలు చేస్తున్నా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాసంతి, రంజిత,రజియా, భారతి, పుష్పలత,శివమ్మ, శ్రీదేవి, సుగుణ, ఆదెమ్మపాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టంకట్టిన ఎమ్మెల్యే

- మున్సిపల్ వైస్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పేర్కొన్నారు. మంగళవారం బ్రాహ్మణ వీధి సచివాలయం వద్ద పల్లెకు పోదాం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. 13వ వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం డిబిటి/నాన్ డిప్యూటీ ద్వారా సంక్షేమ పథకాలకు (రూ.22.66 కోట్ల అంద జేసిన డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కార్యక్రమా లను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టి ప్రజల మన్ననలు పొందా రన్నారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరానికి మించి నిధులు తేవడం నియోజకవర్గం నడపడం కేతిరెడ్డికి సాధ్యమైందని వారు తెలిపారు. కేతిరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు నియోజకవర్గ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గుడ్ మార్నింగ్ పేరిటన నియోజకవర్గంలో అన్ని మండలాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే కేతిరెడ్డిని ఎన్నికల్లో అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత, మాసపల్లి సాయికుమార్, కోఆప్షన్ సభ్యులు షేక్ షమీం, నాయకులు సుభాన్ భాష, తీర్థాల రమణ పాల్గొన్నారు.

చేనేత నాయకుడు సి.మార్కండేయకు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు

విశాలాంధ్ర-ధర్మవరం: శాంతినగర్ పట్టణానికి చెందిన చేనేత కార్మిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పల మార్కండేయ చేనేత రంగంలో చేసిన కృషికి గాను ఆయనకు భారతీయ దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారిచే " మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు అందుకున్నారు. మార్కండేయ చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. చేనేత సేవా కేంద్రం విజయవాడ" ఆధ్వర్యంలో చేనేత శిక్షణ పొంది, మగ్గం నేయడంలో చేనేత కార్మికులకు చీరాల, ధర్మవరం, అనంతపురం, కర్ణాటక రాష్ట్రంలోని కార్మికులకు శిక్షణ ఇచ్చారు. చేనేత కార్మిక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేనేత పరిశ్రమ అభ్యు న్నతికి కృషి చేస్తున్నారు. చేనేత అధికారులతోనూ, ప్రభుత్వం పెద్దలతో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చేనేతలకు ప్రధానమైన మార్కెటింగ్ అంశంపై ప్రభుత్వం వారు ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లకు చేనేత వస్త్రాలను తీసుకెళ్లి, చేనేత వస్త్రాల అమ్మకానికి దోహదపడుతున్నారు.తనకు మహాత్మా జ్యోతి రావు పూలే జాతీయ అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. చేనేత నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలోని శ్రీనివాస నగర్‌లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు మూడు రోజులపాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీవారి సేవకులు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేష్‌కుమార్, అర్చకులు మోహన్ స్వామి, రాజేష్ ఆచార్యులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈనెల 22న అంకురార్పణ, కలశ స్థాపన, శ్రీవారికి తిరు మంజన సేవ, 23న మూల విరాట్ కు పంచా మృతాభిషేకము, విశేష అలంకరణ, అర్చన, వైకుంఠ ద్వార దర్శనం, సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణోత్సవము, 24న శాంతి హెూమం, కలశ ఉద్వాసన, కలసోదక మార్చనా, పూర్ణాహుతి కార్యక్ర మాలు ఉంటాయని, భక్తులు విజయవంతం చేయాలని తెలిపారు.

అన్నదానం దైవసేవతో సమానం..

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదాన కార్యక్రమ నిర్వహణ దైవ సేవతో సమానమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శివానగరంలో పురాతనమైన శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దంపతులు విచ్చేశారు. ఆలయ కమిటీ పెన్నెం గోపీనాథ్, ఆర్.ఆర్. రామచంద్ర, బాసిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలుకుతూ వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ విశిష్టతను ఆలయ కమిటీ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ కార్తీక చివరి మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషం గా ఉందని దాతలు, కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్వహణ జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి ఐదువేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారని చెప్పారు. నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చట్ట ప్రకారమే భూ పంపిణీ చేశాం..

- తహసీల్దార్ యుగేశ్వరి దేవి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే ఎనిమిదవ విడత భూ పంపిణీ చేశామని తహసిల్దార్ యుగేశ్వరి దేవి పేర్కొన్నారు. మంగళవారం మాట్లాడుతూ ఓ దినపత్రికలో "భారీ భూ పందేరం" అంటూ అసత్య ప్రచారంతో కూడిన కథనాన్ని ప్రచురిం చిందన్నారు. అయితే కలెక్టర్ ఆర్డిఓ ఆదేశాలు ప్రకారమే తాను చట్టపరం గా విచారణ చేపట్టి భూ పంపిణీ చేశామని, ఇందులో ఎటువంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. 2022 సెప్టెంబర్ లో అర్హులైన శివాజీ జమేదారులకు 8వ విడత భూ పంపిణీ కింద సాగు పంపిణీ చేయమని జిల్లా యంత్రాంగం ఆదేశించడంతో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న శివాయిజ మేధారులను గుర్తించా మన్నారు. ఈ గ్రామ సభలో కొందరు రైతులు తాము ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్నామని కానీ సదరు భూమిని ఇంతకు మునుపు వేరే వారికి డీ పట్టాలు ఇచ్చారని చెప్పడం జరిగిందన్నారు. దీంతో పట్టా షరతులు ఉల్లంఘన కింద తమకు హక్కు కల్పించాలని కోరారన్నారు. అప్పటి ఆర్డిఓ దృష్టికి తీసుకుని వెళ్ళగా అసైన్మెంట్ బదిలీ నిషేధ చట్టం మేరకు సదరు భూములు స్వాధీనం చేసుకొని సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇచ్చామని, వివరణ లేకుండా ఇటువంటి కథనాలు రాయడం సరైన పద్ధతి కాదని, కక్ష సాధింపు ధోరణితో ఒక దళిత మహిళ అధికారినిగా వేధించడం సమం జసం కాదని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 13, డిసెంబర్ 2023

శ్రమజీవుల కల్పతరువు నీలంరాజశేఖర్‌రెడ్డి

- భూస్వామ్య దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడు
- స్వేచ్ఛ, సమానత్వం కోసం అవిరాళ కృషి
- అనంతపురంలో ఉద్యమానికి ఊపిరిపోయిన మహానేత - నేడు రాజశేఖరరెడ్డి 29వ వర్ధంతి..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కమ్యునిస్టు ఉద్యమ స్ఫూర్తి కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో నీలం చిన్నపరెడ్డి సుబ్బమ్మ దంపతులకు రెండవ కుమారుడు. నీలం పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనైనా బడుగు జీవుల బ్రతుకు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగ ధనుడు. కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి తన సొంత అన్న నీలం సంజీవరెడ్డి పాలకవర్గ రాజకీయాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నా తాను కష్టజీవుల విముక్తికై అనేక బాధలను అనుభవిం చాడు. కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి హై స్కూల్ విద్యాభ్యాసం ముగిసిన తరువాత బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య అభ్యసించారు. మార్క్సిజంతో పరిచయం ఏర్పడడంతో కమ్యూనిస్టుగా మారారు. బెనరస్ జాతీయ కళాశాలలో స్వాతంత్ర సమర యోధులు సుభాష్ చంద్రబోస్,ఎం ఎన్ రాయ్, బీపీ భట్టాచార్య,బాట్లీ వాలా మొదలైన ప్రముఖుల సమావేశాలకు ఆకర్షితుడయ్యాడు. బెనారస్ నుండి తిరిగి వచ్చి జిల్లాలో విద్యార్థి,యువజన సంఘాల నిర్మాణం చేపట్టారు. 1-9-1937న కేశవ్ విద్యానికేతన్‌లో జరిగిన ఓ మావేశానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి 130 మంది హాజరయ్యారు. కె.వి రామకృష్ణారెడ్డి ఎంఏబిఎల్ (రాజశేఖర్ రెడ్డి సోదరి భర్త) అధ్యక్షతవహించాడు. ఆ సమావేశంలో నీలం సంజీవరెడ్డిని అధ్యక్షుడుగా కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్‌ను ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి, విశ్వంలను కార్యదర్శులుగా మొత్తం 14 మందితో యువజన సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం సమావేశం 6 తీర్మానాలను ఆమోదించింది. దారిద్రం, నిరుద్యోగం పారద్రోలి ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ ఇవ్వగలిగిన స్వాతంత్రము పొందడమనేది మొదటి తీర్మానము. యువజన సంఘం స్టడీ సర్కిల్ కార్యకలాపాల్లో రాజశేఖర్ రెడ్డి చురుగ్గా పాల్గొనేవారు. 1939 మే నుండి 30 రోజులపాటు యువజన సంఘం ఆధ్వర్యంలో వేసవి రాజకీయ పాఠశాల హిందూపురం హై స్కూల్ బిల్డింగ్ లో నిర్వహించారు. చివరి రోజు నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకొని ఆ నిర్ణయం మేరకు యువజన ఉద్యమంపై పుస్తకం రాయడానికి తరిమెల నా నాగిరెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి,విద్వాన్ విశ్వం,కె.వి రామకృష్ణారెడ్డితో ఒక కమిటీ ఏర్పడింది.

1938లో కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరారు. 1941- 42 యుద్ధ వ్యతిరేక కార్యకలాపాల సందర్భంగా ప్రకాశం ఆర్డినెన్స్ క్రింద రెండున్నర సంవత్సరాల జైలు జీవితం గడిపారు. ఆగ్రా సెంట్రల్ జైలు, బెనారస్ జిల్లా జైలు, బైరైలీ సెంట్రల్ జైలు, రాజమండ్రి, అలీపూర్ సెంట్రల్ జైళ్ళలో దాదాపు ఐదు సంవత్సరాలు గడిపారు. 1941లో అరెస్టు అయిన సందర్భంలో రాజస్థాన్‌లోని దేవులికి తీసుకుపోయారు. ఆదే జైలులో ఖైదీలు నిరాహార దీక్ష జరుగుతున్న సమయంలో పోలీసులు కామ్రేడ్ రాజశేఖర్ రెడ్డిని ఆగ్రాలోనే ఉంచారు.ఆగ్రా జైల్లో కాన్పూర్ కార్మిక నాయకులు సంతోష్‌కుమార్, కమ్యూనిస్టులు అశోక్‌బోస్, ఓం ప్రకాష్ సంఘల్, గోపాల్, నారాయణశెట్టి, విజయ్ కుమార్ సిన్హా, అజయ్‌గోష్, మాలవ్యా మొదలైన వారు ఉన్నారు. కొంతకాలం తర్వాత ఆగ్రా నుండి రాజమండ్రి జైలుకు మార్చారు. 1943 జనవరి నెలలో పుచ్చలపల్లి సుందరయ్య ఐదు కళ్ళు సదా శివన్, నీలం రాజశేఖర్ రెడ్డి, విద్వాన్ విశ్వం, వీకే ఆదినారాయణ రెడ్డితో అనంతపురం పట్టణంలోని కమలానగర్‌లో ఒక ఇంటిలో సమావేశం జరిపి నీలం కామ్రేడ్ రాజశేఖర్‌రెడ్డిని కార్యదర్శిగా జిల్లా కమ్యూనిస్టు కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలో 1940లో ప్రారంభమైన పార్టీ నిర్మాణం 1946 నాటికి ఒక రూపానికి వచ్చి ఉరవకొండలో ప్రథమ మహాసభ జరిగి కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డిని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1949-52 సంవత్సరాలలో ఆయన ఆస్తిని పోలీసులు జప్తి చేశారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన రాజశేఖర్‌రెడ్డి తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసి ఆర్థికంగా తోడ్పడ్డారు. కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి కొంతకాలం రైల్వే కార్మికుల్లోనూ, రైతు రంగంలోనూ పనిచేశారు. అనంతపురం జిల్లా పార్టీ కమిటీ కార్యదర్శిగా రాష్ట్ర కమ్యూనిస్టు సభ్యులుగా 1961 జూన్‌లో రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన ఎన్నికయ్యారు. 1971 సెప్టెంబర్ నెలలో జరిగిన హైదరాబాద్ మహాసభ వరకు ఆయన బాధ్యతలు శక్తి వంచన లేకుండా నిర్వహించారు. 1971లో కొచ్చిన్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లో కేంద్ర కార్యవర్గ సభ్యులుగా, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నుకోబడ్డారు.కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి నిరంతరం మార్క్సిస్ట్ అధ్యయనశీలుడుగా భూస్వామ్య దౌర్జన్యాలకు ఎదురు నిలిచిన సైనికుడిగా, పేదల పాలిట ఆత్మీయుడుగా, కమ్యునిస్టు శ్రేణులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు

పోరుబాట పట్టిన గ్రామీణ డక్ సేవక్ సిబ్బంది

విశాలాంధ్ర-ఉరవకొండ: గ్రామీణ డక్ సేవక్ సిబ్బంది మంగళవారం ఉరవకొండ మండల కేంద్రంలోని పోస్టల్ డిపార్టుమెంట్ కార్యాలయం ఎదుట మంగళవారం కేంద్ర సంఘాల పిలుపు మేరకు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ 7వ వేతన కమిటిలో అమలుకాని అంశములపై ఇప్పటికి మూడంచెల ప్రోగ్రాం పూర్తి చేసామని, తపాలాశాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప ప్రయోజనం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఆందోళన బాట చేపట్టినట్లు పేర్కొన్నారు.సివిల్ సర్వెంట్ హెూదా వెంటనే ఇవ్వాలని,8 గంటల పనిభారం కల్పించి,12, 24 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ లక్షలకు పెంచి,గ్రాట్యూటి 5 లక్షలకు పెంచాలన్నారు. కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించడంతో పాటు కమలేష్ చంద్ర కమిటీ సిఫార్స్ వేసిన బంచింగ్ అమలు చేయాలన్నారు. జి.డి.యస్. కాంట్రిబ్యూషన్ 10% మరియు డిపార్ట్మెంట్ 10 శాతం కాంట్రిబ్యూషన్ ఇచ్చి,తాత్కాలిక పెన్షన్ ఇవ్వాలని, రెగ్యులర్ జి.డి.యస్.లు సెలవు పెట్టినపుడు వర్క్ లోడుతో సంబంధం లేకుండా సటిట్యూట్‌ను అనుమతించాలని, ఇన్సెంటివ్ / కమీషన్ పద్ధతి రద్దుచేసి ఐ.పి.పి.బి, ఆర్.సి.ఎల్.ఐ, సి.ఎల్.ఐ, ఎన్.ఆర్.ఈ.జి.యస్, మరియు అన్ని రకాల సేవింగు,7వ వేతన కమిటిలో అమలుకాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని, జి.డి.యస్. ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్నిరకాల వేధింపులను ఆసివేయాలని డిమాండ్ చేశారు.

మడకశిర నగర పంచాయతీలో కాంగ్రెస్ ముందడుగు..

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర నగర మున్సిపాలిటీలోని మల్లినాయకపల్లి, చౌటుపల్లి, వజ్రపాళ్యం,చీపులేటి, బేగార్లపల్లి, క్రాస్ , మాలేరోప్పం, అక్కంపల్లి, గొల్లహట్టి, మిట్టబండపాళ్యం బొమ్మయ్య గారి ఇండ్లు, గ్రామాలలో ప్రజా ఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం మండల అధ్యక్షుడు మంజునాథ, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఈశ్వరప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిం చాలని కోరారు. అలాగే రఘువీరా రెడ్డి నాయకత్వంలో 2024వ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగల వాయిపాళ్యం ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంజునాథ్, క్లాస్‌వన్ కాంట్రాక్టర్ ఈశ్వరప్ప, ఆవుల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు బాబుప్రసాద్, పి.రామాంజనేయులు, నాగ భూషణ్‌రెడ్డి, తిప్పన్న, యర్రప్ప, నరసింహప్ప, సున్నపురెడ్డి పాల్గొన్నారు.

ఓటు ఒక వజ్రాయుధం..

మాట్లాడుతున్న ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటే శ్వర్లు

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రజలను పాలించే రాజకీయ నాయకులను ఎమ్మెల్యే ఎంపీలుగా ఎన్నుకునేటప్పుడు మీ ఓటు వజ్రాయుధంగా మారుతుందని రాప్తాడు నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్నికలలో ఐదేళ్లకోసారి మనం వేసే ఓటు ఎంతో విలువైనదన్నారు. 18 ఏళ్ళు నిండిన వారు ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకుని, ఓటు హక్కు పొంది, ఓటు వేయాలని సూచించారు.యువత దేశ భవిష్యత్తు అన్నారు. కార్యక్రమంలో రాప్తాడు తహశీల్దార్ ఏఈఆర్ఓ సి.మునివేలు, ఎస్వీఐటి కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ టి.సూర్యశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో అనంతపురం మరింత అభివృద్ధి..

-వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగిందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం నగరంలోని 62వ సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి బోర్డులతో పాటు వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అనంతపురంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ఎన్నికలు వస్తున్నాయని.. అందరూ బయటకు వచ్చి కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు అధికారం ఇస్తే గత ఐదేళ్లు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు. పేదల సొంతింటి కల సాకారం చేయడానికి అనంతపురంలో 23 వేల మందికి పట్టాలు అందజేశామన్నారు. గతంలో అధికారం చలాయించి మీ ముందుకు వస్తున్న నాయకులను అధికారంలో ఉండి ఏం చేశారో ప్రశ్నించాలన్నారు. నాలుగున్నరేళ్లలో అనంతపురంలో ఏకంగా రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత వైసీపీదని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, వైసీపీ క్లస్టర్ కన్వీనర్ మధుసుదన్ గౌడ్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్పొరేటర్లు ఇసాక్, శ్రీనివాసులు, రాజేశ్వరి, సచివాలయ కన్వీనర్లు ధను బాబు, కిషోర్ బాబు, అనిల్, నస్రీన్, పద్మావతి, నాయకులు నడివంక నాగరాజు, పుల్లయ్య, రామచంద్ర, షరీఫ్, దాదు, రిజ్వాన్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న మాయ అనే విద్యార్థినికి ఉపాధ్యాయులు మంగళవారం అభినందనలు తెలియజేశారు. ఆర్డీటి సౌజన్యంతో జిల్లా కేంద్రంలో నిర్వహించిన హాకీ ఫెస్టివల్ టోర్నమెంట్లో అండర్, 8 విభాగంలో మాయా మొదటి స్థానంగా నిలిచింది. ఇందుకుగాను వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. మాయాస్ఫూర్తితో ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

స్థానికేతురుల నుంచి కాపాడండి

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గ నియోజకవర్గ పరిధి లోని కమ్మదూరు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని స్థానికేతురుల నుంచి కాపాడాలని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమా పేర్కొన్నారు. మంగళవారం ఆ మండల నాయకులు ప్రజలతో కలిసి ఆర్డిఓ రాణి సుస్మిత కు ఆధారాలతో వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి పేదల భూములు, ప్రభుత్వ భూముల కబ్జాలకు హద్దు లేకుండా పోయిందని ఇందుకు నిదర్శనం కందూర్ మండల కేంద్రంలో జగనన్న లేఅవుట్ లో మిగిలిన 80 శాతం స్థలాలను 50 వేల నుంచి లక్ష వరకు కర్ణాటక వాసులకు అమ్మి వైసీపీ నాయకులు అధికారులకు తెలియకుండా అడ్డుగోల సంపాదనకు పాల్పడుతున్నారని, నిజానిజాలు తేల్చి పేదలకు న్యాయం చేయాలని కోరారు.

అనాథ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల వితరణ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు తాడిపత్రి మండలం ఆవుల తిప్పాయిపల్లి గ్రామంలోని రమణ మహర్షి అనథాశ్రమంలో మంగళ వారం చిన్నారులకి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజున ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం జరిగిందని అ సమ్మేళనానికి మా ఆహ్వానం మేరకు వచ్చిన తమ గురువు ఖాజావలి స్వర్గస్తులవడం చాలా బాధాకరమని అన్నారు. ముందుగా ఖాజావలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆశ్రమానికి తమ వంతు సాయంగా రూ. 25000 నగదుతో అనాథ పిల్లలకు భోజన వసతి కోసం 10 పాకెట్లు బియ్యం, 2 పాకెట్లు కందిబ్యాళ్లు అందజేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థి దేవరకొండ శ్రీనివాసులు ఆశ్రమంకు ఫ్రిడ్జ్ అందజేస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు, ఆశ్రమంలోని పిల్లలు పూర్వవిద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జోగిరెడ్డి, కుమార్, గుండా సుధాకర్, నారాయణస్వామి, శ్రీనివాసులు, షేక్షావలి, గోవిందురెడ్డి, వెంకటలక్ష్మిరెడ్డి, రంగస్వామి, సూరి, రవికాంత్‌రెడ్డి, జనార్ధన్, వారి కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు రమణ మహేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో ముప్పవరపు నాగలక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మంగళవారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ అంజనేయులు పాల్గొన్నారు.

ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ లేదు

విశాలాంధ్ర-కణేకల్లు: నాలుగేళ్లయినా ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదని విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కణేకల్ మండలం డా"ఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో మెగా డీఎస్సీ నిర్వహి స్తానని వాగ్దానం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయిన ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. అదేవిదంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయడంలో జగన్ నిర్లక్ష్య చూపుతున్నారని వారు ఆరోపించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు ఒక్కటేనని అన్నారు.

ఎక్కువ జీతం ఇస్తామని మాట మార్చిన వైసీపీ ప్రభుత్వం

అంగన్వాడి వర్కర్ల ధ్వజం

విశాలాంధ్ర-పామిడి: రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడి కార్యకర్తలు పామిడి తహశీల్దార్ వారి కార్యాలయం నందు మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు నిరవధిక సమ్మెలో భాగంగా కార్యకర్తలు, హెల్పర్లు రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఈ రిలే దీక్షలకు మద్దతుగా పలు రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి.అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు.దీంతో మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి అన్నారు. కనీస వేతనం 26,000 ఇచ్చి, గ్రాట్యుటీతోపాటు వారికున్న సమస్యలు పరిష్కరించాలన్నారు.

నిరవధిక సమ్మెలో అంగన్వాడీ వర్కర్లు

విశాలాంధ్ర-పుట్లూరు: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లకు సంబంధించిన మూడు ప్రధాన సంఘాలతో జరిగిన చర్చలు విఫలం కావడంతో మంగళవారం నుంచి పుట్లూరు మండల వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ సమ్మెకు దిగుతున్నంట్లు ప్రకటించారు. మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోషన్, ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని,సర్వీస్ లో ఉండి చనిపోయినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ బీమా, అంగన్వాడీ లకు కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఎఫ్ఆర్ఎస్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్స్‌ను ఒప్పుకునేంతవరకు సమ్మె విరమించుకోమని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ యూనియన్ లీడర్ జయలలిత, శశికళ, రమాదేవి,అనంతలక్ష్మి మరియు అంగన్వాడీ టీచర్స్ వీరికి సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ సూరి,వెంకట చౌదరి, పెద్దయ్య, భాస్కర్ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన మందిరం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో క్రైస్తవుల ప్రార్థన మందిరము మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని క్రైస్తవ మతస్తులు మరియు పాస్టర్లు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పంచాయతీ స్థలాన్ని కేటాయించాలని పాలకవర్గానికి సూచించడంతో పాలకవర్గం ఆమోదంతో ప్రార్థన మందిరము, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. కేటాయించిన స్థలాన్ని మంగళవారం ఎంపీపీ నరసింహులు, వైసీపీ పట్టణ కన్వీనర్ ఎర్రి స్వామి, పార్టీ నాయకులు బసవరాజు, గోవిందు,ప్రసాద్, ఓబన్న పాస్టర్లు పాల్గొన్నారు.

ఆప్కో మాజీ డైరెక్టర్ కొత్త శ్రీనివాసులు మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండకు చెందిన ఆప్కో మాజీ డైరెక్టర్, చేనేత నాయకులు కొత్త శ్రీనివాసులు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సొసైటీలు, క్లస్టర్లు ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించ దానికి కృషి చేశారు. కొత్త శ్రీనివాసులు గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గా పనిచేశారు. అనంతరం బిజెపి పార్టీలో కూడా నియోజకవర్గంలో కీలక వ్యక్తిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

తూనికలు కొలతల అధికారులు ఆకస్మిక దాడులు..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో తూనికలు కొలతల ఇన్స్పెక్టర్ శంకర్ మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఎల్బి నగర్ గ్రామంలో అశోక్ లేయలాండ్ వాహనాన్ని తనిఖీ నిర్వహించారు .అందులో సుమారు 80 ప్యాకెట్లు బియ్యం, విక్టోరియా బ్రాండ్ బ్యాగ్‌లను అక్కడిక్కడే తూకం చేశారు .అందులో 26 కేజీ లు బియ్యం తూకం ఉండగా అందులో 24 కేజీ లు మాత్రమే తూకం రావడంపై 2 కేజీలు తక్కువ ఉండడంతో వినియోగదారులను ఇలా మోసాగిస్తున్నారని ఈ నేపథ్యం లో రూ.40 వేల రూపాయలు జరిమానా రాసినట్లు ఇన్స్పెక్టర్ శంకర్ తెలిపారు. ఇలాంటి తక్కువ తుకాలకు చేసి వినియోగదారులను మోసాగిస్తున్న దళారులపై విస్తృతంగా పర్యవేక్షణ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ ప్రకాష్, టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు.

రాప్తాడును అభివృద్ధి చేయడంలో వైసీపీ నిర్లక్ష్యం : పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: అభివృద్దిలో ప్రథమ స్థానంలో ఉన్న రాప్తాడును వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో సమస్యలకు నిలయంగా మారిందని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. రాప్తాడులో రెండో రోజు జనసేన ఇంచార్జి సాకే పవన్ కుమార్, టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో వందల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ప్రజలకు ఏ సమస్య ఉందన్నా.. వెంటనే వాటిని పరిష్కరించామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు, మండల నాయకులకు ప్రజా సమస్యల గురించి ఆలోచించే తీరిక లేదన్నారు. నిత్యం రాజకీయంగా, వ్యక్తిగతంగా పరిటాల కుటుంబం మీద బురదజల్లడం లేదా తమ సొంత ఆస్తులు పెంచుకునేందుకు దౌర్జన్యాలు, సెటిల్మెంట్లు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అందుకే వైసీపీ పాలనలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు నమ్మకంగా ఉన్నారని.. ఈ సారి కచ్చితంగా వైసీపీ నాయకులకు బుద్ధి చెబుతారన్నారు. అదేవిధంగా దివంగత పరిటాల రవీంద్ర మరణించి 7వేల రోజులైన సందర్భంగా పరిటాల రవీంద్ర, దివంగత ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిగా రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి ధనుంజయనాయుడుకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచ్ సాకే తిరుపాలు, గజ్జల నారాయణస్వామి, మరూరు గోపాల్, పంపు ఇంద్ర, గంగలకుంట రమణ, కృష్ణ, జయరాముడు, పుల్లలరేవు గోపాల్, రామకృష్ణ, నాగభూషణ, బీరన్న, గేట్ సత్తి, రామనేపల్లి రాము, తలారి శివయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

39వ డివిజన్‌లో డ్రైనేజీ నిర్మించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : సీపీఐ పార్వతమ్మ కాలనీ శాఖ కార్యదర్శి పి. మునాఫ్ మంగళవారం 39వ డివిజన్ 6-623-14-ఎ పై డోర్ నంబరు నుండి 6-623-122 డోర్ నంబరు వరకు డ్రైనేజి నిర్మించాలని, అలాగే తాగునీరు పైపులైను డి.నెం. 6-623-122 నుండి 6-6-12 నంబరు వరకు ఏర్పాటు చేయాలని 39వ డివిజన్ కార్పొరేటర్ చింతకుంట మంగళవారం సుశీలమ్మకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 5 ఇళ్ళకు తాగునీటి పైపులైను కనెక్షన్ ఇవ్వాలని గతంలో ఎమ్మెల్యే గడపగడప కార్యక్రమానికి వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకురాగా తర్వలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదని నగర మేయర్ కి తెలియజేయగా వారు కూడా 10 రోజులలోపల మంచినీటి కనెక్షన్లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. నీటికొళాయి లేక ఇబ్బంది పడుతున్న వారికి కొళాయి కనెక్షన్లు ఇప్పించవలసినదిగా వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సి.రాంబాబు, బి.రాము, రమాదేవి, పద్మావతి, నాగమునెమ్మ, పి సుశీలమ్మ పాల్గొన్నారు.

జర్నలిస్టు ఈశ్వర్‌ను పరామర్శించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు బికే. పార్ధ సారధి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలో ఇటీవల జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి, విశ్రాంతి పొందుతున్న గోరంట్లలోని చౌడేశ్వరి కాలనీలో గల జర్నలిస్ట్ ఈశ్వర్ నివాసానికి బికె పార్థ సారథితో పాటు మండల జనసేన అధ్యక్షుడు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి అజంతుల్లా,ఉమ్మర్ ఖాన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నరేష్ యాదవ్, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల జయరాం, పెయ్యాల వెంకట్‌రెడ్డి, కురుబ మల్లికార్జున, సోషియల్ మీడియా ఇంచార్జ్ మణిశేఖర్ పార్థసారధి వెంట ఉన్నారు. పార్థసారథి మాట్లాడుతూ.. జరిగిన దాడికి గల కారణాలు, తీసుకుంటున్న వైద్యం వివరాలను ఆరా తీశారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పాలసముద్రం మనోహర్, బూదిలి లక్ష్మిపతి, బొబ్బిలి రామ్మోహన్ పాల్గొన్నారు.

తిరునాంపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ...

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని తిరునాంపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండల తెలుగుదేశం నాయకులు మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మినీ మేనిఫెస్టోలోని ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేశారు. వచ్చే ఎన్నిక లలో టీడీపీని గెలిపించాలని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని గ్రామ ప్రజలకు కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, బీసీ అధికార ప్రతినిధి మదరాజు, రామచంద్రారెడ్డి, తాంద్రవిక్రమ్, ఆది, దివాకర్‌రెడ్డి, నరసింహచౌదరి, నీలకంఠారెడ్డి, బాలు, వెంకటేష్, ఖాదర్ వలీ, హరి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సహకార సంఘం ఛైర్మన్ రాజీనామా

విశాలాంధ్ర-పరిగి: సహకార సంఘం ఛైర్మన్, మండల వైసీపీ సీనియర్ నాయకులు చెర్లోపల్లి మారుతిరెడ్డి మంగళవారం సహకార సంఘం ఛైర్మన్ పదవికి, వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో కష్టపడ్డ కార్యకర్తలకు కానీ, సహకార సంఘం అధ్యక్షుడుగా ఉండి ఏ ఒక్క రైతుకు కూడా న్యాయం చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.